# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది. 04.03.2021

## బండి సంజయ్ ప్రధానితో ఐటీఐఆర్‌ను ప్రకటింపజేయాలి

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (ఐటీఐఆర్)ను రాష్ట్రానికి మంజూరి చేయించాలి. కానీ ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోకుండా వాగాండబరాలు చేయడం మానుకోవాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

గత యుపీఏ ప్రభుత్వం హైదరాబాదు, బెంగుళూరులో ఐటీఐఆర్‌ను ప్రకటించింది. కానీ బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకొచ్చిన తర్వాత గత ఏడేళ్ళ నుండి దాని అమలుకు పూనుకోకుండా నిలిపివేసింది. గతంలోనే ఏర్పాటు చేసి ఉంటే వేలాది కోట్ల పెట్టుబడి వచ్చి వందలాది ఐటీ పరిశ్రమల ఏర్పాటుతో లక్ష మందికి పైగా నిరుద్యోగులకు ఉపాధి లభించేది. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాదుకు ఐటీహబ్‌గా మరింత గుర్తింపు వచ్చి, ఆర్థికంగా మరింతగా అభివృద్ధి చెందేది. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగానే ఐటీఐర్ పథకాన్ని నిలిపేసి తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసింది. తెలంగాణ బీజేపీ ఎంపీలు, కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి దాని అమలుకు అవసరమైన చర్యలు తీసుకోకుండా అవాకులు, చెవాకులు మాట్లాడుతున్నారు. బీజేపీ ఎంపీలు రాష్ట్ర విభజన హామీలు సాధించడంలో విఫలమైనారు. దీనికి తోడు ఐటీఐర్‌ను కూడా అదే బాటలోకి నెట్టారు.

ఇప్పటికైనా ప్రధానమంత్రి మోడీతో ఐటీఐర్ పథకాన్ని ప్రకటింపజేసే విధంగా తెలంగాణ బీజేపీ ఎంపీలు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి